క్లుప్తంగా

సొసైటీ క్వారీలపై విచారణ జరిపించాలి



వెంకటాపురం(కె): మండలంలోని గిరిజన సొసైటీ ఇసుక క్వారీలపై అధికారులు విచారణ జరిపించాలని ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు పూనెం రామచందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ అంటి నాగరాజుకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సొసైటీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుచ్చింటి చిరంజీవి, పర్షిక సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తైన స్తంభాలు ఏర్పాటు చేయాలి

వాజేడు: గోదావరి వరదల కారణంగా ముంపుకు గురయ్యే ప్రదేశాల్లో ఎత్తైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి అన్నారు. ఈ మేరకు విద్యుత్ ఏఈ అర్షద్ అహ్మద్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. మండల కేంద్రం నుంచి గుమ్మడిదొడ్డి, పెద్దగొళ్లగూడెం, కడేకల్, కృష్ణాపురం, పేరూరు వద్ద మత్రిమాగు వాగు సమీపంలో గోదావరి వరదలతో విద్యుత్ స్తంభాలు నీట మునుగుతున్నాయని అన్నారు. అధిక వర్షాలు కురిస్తే ధర్మవరం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. దేవయ్య, బతకమ్మ, కృష్ణబాబు ఉన్నారు.

హర్షం వ్యక్తం



ములుగు రూరల్: మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ శోభరాణి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రమేష్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పించాలని వరంగల్ 2 డిపో మేనేజర్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్నను కోరినట్లు తెలిపారు. స్పందించిన వారు బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలకు వచ్చిన ఆర్టీసీ బస్సును సర్పంచ్ రత్నం భద్రయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఉదయం 9 గంటలకు బస్సు ప్రారంభమవుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ చంద్రగిరి కుమార్, ఉపసర్పంచ్ రవిచందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డైలీ వేజ్ వర్కర్‌కు సన్మానం



ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని కాటాపూర్‌లో గల ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్‌గా పనిచేస్తున్న చెన్నం నర్సయ్యను వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం సన్మానించారు. డైలీ వేజ్ వర్కర్‌గా హాస్టల్ ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు అందుబాటులో ఉండేవారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఇందారపు లాలయ్య, దామెరవాయి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు భిక్షపతి, నాయకులు వెంకన్న, సతీష్, వార్డెన్ రాందాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

వాజేడు: మండలంలోని పాయబాటల గ్రామం జాతీయ రహదారిపై ఎస్సై అశోక్ సోమవారం వాహనాలు తనిఖీ చేపట్టారు. సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేసి అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించారు. సరియైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.

బంద్ విజయవంతం

ములుగు రూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతం అయినట్లు జిల్లా కన్వీనర్ మణికంఠ వెల్లడించారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. దశాబ్ది కాలంగా పాఠశాలలను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కేజీ టూ పీజీ విద్య ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

మత్తు మాయలో పడొద్దు

- సీనియర్ సివిల్ జడ్జి మాధవి



ములుగు రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి మాధవి

ములుగు రూరల్: ప్రాణాలకు హానీ కలిగించే మాదకద్రవ్యాల మాయలో పడొద్దని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి అన్నారు. మండల పరిధిలోని బండారుపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి మాట్లాడారు. యువత మత్తుకు ఒకసారి బానిసైతే భవిష్యత్‌లో అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికే చాలా మంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమృతరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాలచారి, ప్రధాన కార్యదర్శి మేకల మహేందర్, బాలుగు చంద్రయ్య, రాజేందర్, రవీందర్, విజయ్‌కుమార్, ప్రణయ్ ప్రసాద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: విద్యార్థులు, యువతీ యువకులు మత్తు పధార్థలకు దూరంగా ఉండాలని సీఆర్పీఎఫ్ సీఐ గైదని అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం ఏటూరునాగారం 59 బెటాలియన్ సీఆర్పీఎఫ్ పోలీసులు స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి వై జంక్షన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాటుకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థలకు బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు చెప్పే మాటలు విని, చదువు చెప్పే గురువుల సూచనలు పాటిస్తూ ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ ఎస్సై అశోక్, స్థానిక ఎస్సై శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



ఏటూరుగారం: ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు



వెంకటాపురం(కె): ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

వెంకటాపురం(కె) : మాదకద్రవ్యాలు ప్రాణాంతకమని ఎస్సై తిరుపతిరావు, సీఆర్‌పీఎఫ్ సీఐ విజయ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసేల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగించారు. యువత, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గుట్కా, మద్యం, గంజాయి, పొగాకు, వంటి అలవాట్లు చాలా ప్రమాదకరమని అన్నారు. చదువుపై దృష్టి సారించి మంచి ర్యాంకులు సాధించాలన్నారు. మత్తు పదార్థలు జీవితాన్ని చిత్తు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రామచంద్రరావ్,సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే మంచి ర్యాంకులు



వెంకటాపురం: విద్యార్థులచే పుస్తకాలు చదివిస్తున్న డీఈఓ పాణిని



వాజేడు: పఠనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ

వెంకటాపురం(ఎం): పుస్తక పఠనంతోనే మంచి ర్యాంకులు సాధించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం పఠనోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జూలై 31 వరకు ప్రతీ రోజు పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అక్షరదోషాలు లేకుండా చూస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతీ తరగతిలో గ్రంథాలయ పీరియడ్‌ను కేటాయించి, గ్రంథాలయంలో పఠనాభివృద్ధి పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనగాం బాబురావు, కో ఆర్డినేటర్లు అర్జుంరాజు, సాంబయ్య, ఏసీజీఈ జయదేవ్, సీఆర్పీ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాజేడు: విద్యార్థులు ధారాళంగా చదివిందుకే పఠనోత్సవ కార్యక్రమం చేపట్టినట్లు ఎంఈఓ వెంకటేశ్వరావు అన్నారు. మండలంలోని జగన్నాథపురం ఎంపీయూపీఎస్ పాఠశాలలో పఠనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ విద్యార్థి పాఠశాలలోని పుస్తకాలతో పాటు వార్తా పత్రికలు, కథల పుస్తకాలను చదవాలన్నారు. చదవడం మూలంగా తెలివితేటలతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉంటారన్నారు. ఆయన వెంట ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి స్వరూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం(కె): విద్యార్థులచే పఠనం చేయిస్తున్న ఉపాధ్యాయులు

వెంకటాపురం(కె): విద్యార్థులు తరుచూ పుస్తకాలు చదవాలని మండల నోడల్ ఆఫీసర్ బోర్లే శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని రంగరాజాపురం కాలనిలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం పఠనోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ నెల 31వ తేది వరకు పఠనోత్సవ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మండంలోని అన్ని పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల దృష్టిని చదువుపై మళ్లిస్తామని అన్నారు. విద్యార్థులు దారాళంగా చదవటం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. హెచ్ఎం సుజాత, శ్యామల, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

'సికిల్‌సెల్'పై అవగాహన



ఆశావర్కర్లకు చీరెలు పంపిణీ చేస్తున్న వైద్యుడు

వెంకటాపురం(కె): సికిల్‌సెల్ ఎనిమీయా వ్యాధిపై వైద్య సిబ్బంది అవగాన కలిగి ఉండాలని మాత పోషణ జిల్లా అధికారి డాక్టర్ పవన్ సూచించారు.ఈ మేరకు మండలంలోని ఎదిర పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాధిని గుర్తించడం, పరీక్ష చేయడం, నివారణ చర్యలపై పలు సూచనలు చేశారు. మాతశిశు సంరక్షణపై తీసుకోవాలన చర్యలపై సమీక్షించారు. అనంతరం ఆశా వర్కర్లకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి భవ్యశ్రీ, వైద్య సిబ్బంది భాస్కర్, యాకలక్ష్మి, దుర్గారావు, రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ములుగు రూరల్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తోకల రవి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను తక్షణమే అందించాలన్నారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలని, ఖాళీగా ఉన్న 15 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ప్రతీ పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుగులోత్ రమేష్, రాకేష్, లక్ష్మన్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనతోనే రైతులకు న్యాయం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి: సీఎం కేసీఆర్ పాలనతోనే రైతులకు న్యాయం జరుగుతుందని ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య అన్నారు. ఖరీఫ్ సీజన్ పంటసాగుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు ప్రవేశపెట్టిన ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. రైతాంగానికి ఏడాదికి రెండుసార్లు పెట్టుబడి సాయం అందిస్తున్న కేసీఆర్‌ని రైతులు గుండెల్లో పెట్టుకుంటున్నారన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తడుగుల మల్లయ్య, మాజీ మండల అధ్యక్షురాలు రాజశ్రీ, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ మోహన్‌రావు, నాయకులు వసంతరావు, లింగాచారి, జయపాల్‌రెడ్డి, సాంబయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

వెంకటాపురం(కె) ఖరీఫ్ సీజన్‌లో భాగంగా రైతులకు విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏటూరునాగారం ఏడీఏ శ్రీధర్ హెచ్చరించారు. మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను, రికార్డులను, పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీకే విక్రయించాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన వస్తువులకు తప్పనిసరిగా బిల్లులను ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్దే విత్తనాలను, ఎరువులను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏఓ గుంటక నర్సింహారావు తదితరులు ఉన్నారు.

పాత మెనూ ప్రకారమే వంటలు చేస్తాం

వాజేడు: ప్రభుత్వ పాఠశాలల్లో పాత మెనూ ప్రకారమే వంటలు చేస్తామని మధ్యాహ్న భోజన కార్మికులు అన్నారు. ఈ మేరకు సోమవారం ఎంఈఓ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం వంటలు చేయలేమని తేల్చి చెప్పారు. ప్రభుత్వం ప్రతీ విద్యార్థికి అదనంగా రూ. 10 కేటాయిస్తే వంటలు చేసేందుకు వీలుందని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని వినతిలో పేర్కొన్నారు.



వాజేడు: ఎంఈఓకు వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

వృద్ధ దంపతులకు ఆర్థిక సాయం

మంగపేట: మండలంలోని కొత్తమల్లూరు గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధ దంపతులను రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ బాడిష నాగరమేష్ చేయూతనిచ్చారు. గ్రామానికి చెందిన మాటూరి గోపయ్య, గోపమ్మ దంపతులు వృద్ధాప్యంలో ఒంటరిగా జీవిస్తు పేదరికంతో ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ట్రస్టు చైర్మన్ వృద్ధ దంపతులతో కొంతసేపు ముచ్చటించారు. ట్రస్టు తరుపున అండగా ఉంటానని అన్నారు. ఎల్లప్పుడు యే అవసరం వచ్చిన పూర్తి సహకారం అందిస్తానని, మనోధైర్యం కల్పించారు. తక్షణ సాయంగా బియ్యం, కొంత నగదుతో పాటు నిత్యవసర సరుకులను అందించారు. ట్రస్టు తరుపున పేదలకు సాయం చేస్తామన్నారు. ట్రస్టు వైస్‌చైర్మన్ నవీన్, సభ్యులు ఆదినారాయణ, వీరస్వామి, రమేష్, మహేష్, బాబు, నరేష్, అరున్, నర్సింహారావు, భూషణం, సాంబులు, మునేశ్వర్‌రావు, మహేష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి



ఎస్ఎస్ తాడ్వాయి: విద్యుత్ వైర్ తెగిపడడంతో దుక్కిటెద్దు మృతి చెందింది. ఈ సంఘటన మండలంలోని నార్లాపూర్‌లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన భూక్య వెంకట్ తన దుక్కిటెద్దు గ్రామ పరిసరాల్లోని ఓ రైతు ఇంటి వెనకాల కట్టేశాడు. రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తెగిపడింది. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ రూ.50 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలో దుక్కిటెద్దు మృతి చెందడంతో వ్యవసాయ పనులు ఎలా చేయాలని రైతు వాపోయాడు. ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు తరుచుగా జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు

హామీలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్



మాట్లాడుతున్న పైడాకుల అశోక్

ములుగు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ పార్టీ తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ విమర్శించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవని, నిరుద్యోగ భృతి అటుకెక్కిందన్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల ఫైలు ప్రగతి భవన్ దాటడం లేదని ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అస్తవ్యస్థంగా మార్చిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికి దక్కిందని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా అమరవీరుల త్యాగాలను గుర్తించి స్వరాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమయిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవియాదవ్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, రవి, శంకరయ్య, షకిల, రవికుమార్, రేవంత్‌యాదవ్, షర్ఫోద్దీన్ , విజయాకర్, అశోక్, ఓంప్రకాశ్, రాజు, రఘు, సర్వర్, శ్రీను, బైకాని మధు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి సాహుజీ జయంతి



ఏటూరునాగారం: ఛత్రపతి సాహుజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



వాజేడు: విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఏటూరునాగారం: రిజర్వేషన్ పితామహుడు ఛత్రపతి సాహుజీ మహరాజు 19వ జయంతిని మండల కేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు ఎంపెల్లి రాజు ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ జిల్లా నాయకుడు భిక్షపతిగౌడ్ హాజరై ఛత్రపతి సాహుజీ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలోని 85 శాతం శూద్రులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయాలకు దూరమవుతుండగా కొల్లాపూర్ సంస్థానంలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, దేశాన్ని అభివృద్ధి పథంలోకి కొనుకొచ్చిన ఘనత ఛత్రపతి సాహుజీ మహరాజుదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్‌వర్మ, మహేష్, సురేష్, వీరస్వామి, రమేష్, రాజు, రాజు, రాజు, రాజు, సాగర్, శుభాష్, సిద్ధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెన్నులు, నోట్ పుస్తకాల పంపిణీ

వాజేడు: మండలంలోని మొట్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు వెల్ విజన్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెన్నులు, నోట్ పుస్తకాలు, పలకలు, వాటర్ బాటిళ్లు అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ మానవ అభివృద్ధికి విద్య ముఖ్యమైందన్నారు. ఛత్రపతి మహరాజ్ 149వ జయంతి సందర్భంగా వెల్ విజన్ సేవా ఫౌండేషన్ అధినేత కందుల శ్రీనివాస రావు ఆదేశాల మేరకు విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరావు, ప్రేమకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ భూపతి పాల్గొన్నారు.

అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



కార్డన్‌సెర్చ్‌లో మాట్లాడుతున్న ఎస్సై

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై వెంకటేశ్వరరావు సూచించారు. మండలంలోని కాల్వపల్లి గొత్తికోయగూడెంలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గూడెంలో నివసిస్తున్న కుటుంబ సభ్యుల వివరాలు, కొత్త వ్యక్తుల సంచారంపై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గూడెంలోకి కొత్త వ్యక్తులు అనుమానితంగా కనిపిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. అసాంఘీక శక్తులకు, మావోయిస్టులకు సహకరించొద్దని సూచించారు. సమస్యలుంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని చట్టపరంగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుల రాష్ట్రంగా తెలంగాణ



కరపత్రాలు పంచుతున్న బీజేపీ నాయకులు

వెంకటాపురం(ఎం): ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను సీఎం కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆరోపించారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కేశవపురం, అడవిరంగాపురం గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలన గురించి ప్రజలకు వికరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం తప్ప ప్రజలు బాగుపడలేదని విమర్శించారు. నిరుపేదల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజలు పూర్తి మద్దతు ఇస్తున్నారని అన్నారు. రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు అజ్మీర కృష్ణవేణి, మండలాధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్, నాయకులు మల్లేష్, తిరుపతి, ధర్మయ్య, రమేష్, ఫణీశ్వర్‌రెడ్డి, కృష్ణ, దేవేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న తుమ్మల వెంకట్‌రెడ్డి

ములుగు రూరల్: అర్హులైన నిరుపేదలందకీ ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు పలు డిమాండ్‌లను సాధించేందుకు జూలై 3న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు తుమ్మల వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వారిపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. గృహలక్ష్మీ పథకం ద్వారా రూ.10 లక్షలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11లక్షల ఎకరాలకు పోడు హక్కు పత్రాలు ఇస్తామని చెప్పి ప్రస్తుతం 4లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇస్తామనడం శోషనీయమన్నారు. జిల్లాలో 37 వేల మంది దరఖాస్తులు చేసుకుంటే కొంత మందికి మాత్రమే హక్కుపత్రాలు ఇవ్వడం సరికాదన్నారు. పలు డిమాండ్‌లను నెరవేర్చాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జూలై 03న నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకుడు అమ్జద్‌పాషా, గిరిజన సంఘం నాయకుడు కొర్ర రాజు, రమేష్, లక్ష్మీ, నటరాజ్, గుండబోయిన రవిగౌడ్ పాల్గొన్నారు.